# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

TGTEL/25/A2341

సంపుటి : 01 | సంచిక : 03 | 04.09.2025 | గురువారం | పేజీలు : 02




## సమ్మక్క సారక్క జాతర ఆత్మగౌరవానికి ప్రతీక

- జాతర పనులపై మంత్రుల సమీక్ష

2లో..









# సంబురంగా ‘తీజ్’ వేడుక

- పాలకుర్తిలో ఘనంగా ముగింపు ఉత్సవాలు
- గిరిజనుల ఆటపాటలతో దద్దరిల్లిన రాజీవ్ చౌరస్తా
- హాజరైన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**పాలకుర్తి వాణి, జిల్లా ప్రతినిధి :** జనగామ జిల్లా పాలకుర్తి నియోజక వర్గంలో తీజ్ పండుగ ముగింపు ఉత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. బానోతు మహేందర్ నాయక్ ఆధ్వర్యంలో గిరిజనులు, గిరిజన మహిళలు ప్రత్యేక దుస్తులు ధరించి ఆకట్టుకున్నారు. అంతకుముందు తీజ్ బుట్టలను మహిళలు, యువతులు పూజలు నిర్వహించారు. రాజీవ్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై మాట్లాడారు. బంజారా, లంబాడీ సంస్కృతి సాంప్రదాయానికి చాటి చెప్పే పండుగలలో అతి ముఖ్యమైనది తీజ్ పండుగ అన్నారు. లంబాడీ లను గుర్తించింది కేసీఆర్ అని, తండాలను గ్రామ పంచాయతీలు చేసింది కూడా ఆయనే అన్నారు. రాజధానిలో లంబాడీ బిడ్డల కోసం సేవాలాల్ భవన్ నిర్మించామన్నారు. నియోజక వర్గంలోని అన్ని మండల కేంద్రాల్లోని తండాలు, గ్రామ పంచాయితీల నుంచి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, గిరిజన బంజారా ముఖ్య నాయకులు, మహిళలు, యువజన నాయకులు, యువతులు భారీ సంఖ్యలో తీజ్ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం తీజ్ బుట్టలతో మహిళలు చిన్నారులు వేదికపై సందడి చేశారు. గిరిజనులు ఆటపాటలతో అలంకరించగా.. కళాకారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పల్ల సుందర్ రాంరెడ్డి, జరుపులు బాలు నాయక్, వెంకట్ రెడ్డి, వినయ్ కుమార్ రావు, పసునూరి నవీన్, శ్రీనివాసరావు, కూటి కంటి నరేష్ గౌడ్, నాగరాజు, అఖిల్, మామిళ్ళ శోభన్, వెంకట్, బానోతు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.






## తండ్రి చిటికన వేలుతో ఉద్యమాలు నేర్చా..!

- ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు

**పాలకుర్తివాణి, హైదరాబాద్ బ్యూరో :** జన్మనిచ్చిన తండ్రి కేసీఆర్ చిటికన వేలు పట్టుకుని ఉద్యమాలు చేయడం చేర్చుకున్నానని ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇవాళ ఆమె జూబ్లిహిల్స్‌లోని తెలంగాణ జాగృతి ప్రధాన కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ‘జై తెలంగాణ.. జై జాగృతి’ అని నినాదం చేస్తూ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ముందుగా ఆమెపై బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన సస్పెన్షన్ ఆర్డర్‌ను చదవి వినిపించారు. నిన్న మధ్యాహ్నం బీఆర్ఎస్ నుంచి ప్రకటన విచ్చిందని, తాను ప్రవర్తిస్తున్న తీరు, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలతో సస్పండ్ చేశారని అని కామెంట్ చేశారు. లేఖలో రెండు అంశాలపై తాను మాట్లాడతానని అన్నారు. తాను జైలు నుంచి వచ్చాక గురుకులాల్లో పరిస్థితులపై అనేక పోరాటాలు చేశానని అన్నారు. బనకచర్లపై రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటు చేశారని తెలిపారు. సీఎం జిల్లాలో భూ నిర్వాసితులకు అండగా నిలబడ్డానని పేర్కొన్నారు. పెన్షన్లు పెంచాలని.. ఆడ బిడ్డలకు ఆర్థిక సాయంపై పోర్టు కార్డు ఉద్యమం చేశానని అన్నారు. నవంబర్ నుంచి 47 నియోజకవర్గాల్లో ప్రజా సమస్యలపై పోరాటం చేశారని అన్నారు.




## భక్తుల సేవలో యువత

## సమ్మక్కసారక్క జాతర తెలంగాణ

# ఆత్మగౌరవానికి ప్రతీక

- జాతరలో శాశ్వత నిర్మాణాలు పటిష్టంగా ఉండాలి
- రెండు కుంభమేళాలు నిర్వహించిన సంస్థలే మాస్టర్ ప్లాన్ రూపకల్పన
- రాష్ట్ర సచివాలయంలో మేడారం మాస్టర్ ప్లాన్ పై సమీక్ష
- పాల్గొన్న మంత్రులు కొండా సురేఖ, సీతక్క, లక్ష్మణ్ కుమార్



**పాలకుర్తి వాణి, (హనుమకొండ, హైదరాబాద్) :** తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అయిన సమ్మక్క సారక్క వనదేవతల జాతర ఖ్యాతి ఖండాంతరాలు దాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వెల్ఫేర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలోని దేవాదాయ శాఖ మంత్రి కార్యాలయంలో మేడారం మాస్టర్ ప్లాన్ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. మంత్రి కొండా సురేఖ నేతృత్వంలో జరగ్గా... మంత్రులు సీతక్క, లక్ష్మణ్ కుమార్, ఎండోమెంటు ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామాయ్యర్, ములుగు కలెక్టర్ దివాకర్ పాల్గొన్నారు. పలుమార్లు కుంభమేళలు నిర్వహించిన సంస్థకు మాస్టర్ ప్లాన్ నిర్వహణ బాధ్యతలు అప్పగించినట్టు అధికారులు మంత్రులకు వివరించారు. సమ్మక్క సారలమ్మ పూజారుల సూచనల మేరకు మేడారం దేవాలయ ప్రాంగణ నూతన డిజైన్ ను మంత్రులు ప్రత్యేకంగా పరిశీలించారు. డిజైన్లలో చేయాల్సిన మార్పులపై మంత్రులు సూచనలు చేశారు. మేడారం నిర్వహణ పనులను సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మహా మేడారం జాతరలోపు పూర్తి చేయాల్సిన పనులను త్వరగా చేపట్టాలని మంత్రులు సూచించారు. సమ్మక్క సారలమ్మ పూజారులతో చర్చించి వారి అభిప్రాయం మేరకు ఆధునికరణ పనులు చేపట్టాలని నిర్ణయించారు. భక్తుల సందర్శనార్థం అమ్మవారి గద్దెల ఎత్తు పెంచాలని పూజారులు ప్రభుత్వం దృష్టికి తీసుకురాగా. ఈ మహా మేడారం జాతరకు రూ. 150 కోట్లను ప్రభుత్వం కేటాయించిందని గుర్తు చేశారు. మాస్టర్ ప్లాన్ డిజైన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి... ఆయన అనుమతి తీసుకున్న తర్వాత ముందుకు వెళతామన్నారు. మేడారం అభివృద్ధి ప్రతి దశలో పూజారుల ను భాగస్వామ్యం చేస్తామన్నారు.

### మాస్టర్ ప్లాన్ బడ్జెట్ వివరాలు.

- మొత్తం రూ. 236.2 కోట్లతో మాస్టర్ ప్లాన్నను రూపొందించారు...
- గద్దెల అభివృద్ధికి రూ. 58.2 కోట్లు
- గద్దెల వద్ద కళాకృతి పనులకు రూ. 6.8 కోట్లు
- జంపన్న వాగు అభివృద్ధి కోసం రూ. రూ39 కోట్లు.
- భక్తుల అకామిడేషన్ నిమిత్తం రూ. 50 కోట్లు
- రోడ్ల అభివృద్ధి నిమిత్తం రూ. 52.5 కోట్లు
- మిగతావి ఇతరత్రా ఖర్చుల నిమిత్తం వెచ్చించనున్నారు.



## సిద్దార్థ విద్యార్థులకు నగదు బహుమతి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** గణపతి నవరాత్రుల సందర్భంగా గుడివాడ చౌరస్తాలో విగ్నేశ్వర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 13 పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. మొదటి బహుమతి సిద్దార్థ విద్యాలయంకు దక్కగ.. 5016 నగదును మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య అందించారు. పోటీలో పాల్గొన్న విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ జక్కుల రవీందర్ అభినందించారు. రెండవ బహుమతి 2016 నగదు సుధా టెక్నో విద్యాలయంకు, మూడో బహుమతి 2016 క్యాష్ ప్రగతి విద్యాలయంకు దత్యాయని కమిటీ అధ్యక్షుడు చారగుండ్ల శివ తెలిపారు. సింగ వెంకట్ రాజు, తాళ్ల రామకృష్ణ, అశోక్ పాల్గొన్నారు.



## ఘనంగా కుంకుమార్చన పూజ



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా జనగామ రోడ్డులోని విఘ్నరాజా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా కుంకుమార్చన పూజా కార్యక్రమం నిర్వహించారు. 80 మంది మహిళలు పాల్గొన్నారు. కమిటీ గౌరవ అధ్యక్షులు నంద సమ్మయ్య, అధ్యక్షులు పెద్దూరి శంకరయ్య, కమిటీ సభ్యులు శ్రీపాద ఉప్పలా చారి, కాటబత్తిని సోమన్న, శ్రీపాద సోమేశ్వర చారి,మారోజు ఉపేంద్ర చారి,శ్రీకాంత్,గుడ్ల రాజు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.




## బియ్యం అందజేత

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి స్ఫూర్తితో పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ఎడవెల్లి సోం మల్లయ్య సహాయ సహకారాల్లో ముందుకు సాగుతున్నారు. పాలకుర్తిలో ఇటీవల గాదెపాక చిన యాకయ్య అనారోగ్యంతో మృతి చెందగ.. వారి కుటుంబ సభ్యులను మల్లయ్య ఓదార్చి పరామర్శించారు. బుధవారం 50 కిలోల బియ్యం అందించారు. మృతుడి భార్య మరియమ్మ , కుమారులు అభిషేక్, పుష్పక్, సోదరులు కృష్ణ యాకయ్య, మహేందర్, ఇతర కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు (రిటైర్డ్) డాక్టర్ గద్దల యాకసోమయ్య, ఎడవెల్లి సుభాష్, ఎడవెల్లి వెంకటేశ్వర్లు, ఎడవెల్లి సునీల్ మహాజన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల సేవలో యువత

- ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు
- అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ దంపతులు

**పాలకుర్తి వాణి, దేవరుప్పుల :** జనగామ జిల్లా దేవరుప్పుల మండలం, పెద్దమదుర్ గ్రామంలో శ్రీ మల్లికార్జున గజాణన మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం బీఎస్ ఆర్ జిల్లా నాయకుడు, కమిటీ శాశ్వత విగ్రహ దాత బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ గణనాధుడి కృపతో ప్రతి సంవత్సరం జరుగుతున్న ఉత్సవాలు సామాజిక ఐక్యతకు, భక్తి భావనలకు ప్రతీక అని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమంలో బాగస్వామ్యులు అవ్వడం ఆనందంగా ఉందని అన్నారు. అన్నదానం అన్నది అత్యుత్తమ దానం అని,భక్తుల సేవలో యువత ముందుకు రావడం అభినందనీయం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ నిర్వాహకులు, కమిటీ సభ్యులు ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీకాంత్ దంపతులను శాలువాతో మర్యాదపూర్వకంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మల్లికార్జున గజాణన మండలి సభ్యులు, యువకులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నేత లక్ష్మీపతి మృతి



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండలం గూడూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ప్రజా వైద్యుడు, వైట్ల లక్ష్మీపతి మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ లక్ష్మీపతి భౌతిక కాయలకి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవ రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు బెల్లి దేవేందర్, గుగ్గుల ఆదినారాయణ, మాచర్ల పుల్లయ్య, మాజీ సర్పంచ్ విరమనేని యాకాంతరావు, అడ్డు రవీందర్రావు, గుగులోతు కిషన్ నాయక్, బిసి సెల్ అధ్యక్షుడు ఐలేస్ యాదవ్, మాజీ సర్పంచ్ పోగు శ్రీనివాస్, ఎండీ. సలీం, ఎండి మదర్, ములుగురు యాకయ్య, పత్తూరు శ్రీనివాస్ పాల్గొన్నారు.

The imprint line should be printed legibly as Printed by Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, printed at and published at 4 109/3, palakurthy, Jangaon district editor DHEERAVATH SREENU NAIK.